TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 158 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, మే 9, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## శామ్ పిట్రోడావి ముమ్మాటికీ 'జాతి వివక్ష' వ్యాఖ్యలు

- శరీరం రంగుతో ప్రజలను అవమానిస్తారా ?
- మతపరంగా రిజర్వేషన్లు ఎలా ఇస్తారు?
- అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నం
- వరంగల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

2



## వ్యతిరేకులను నరికేయండి

- అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్
- వైఎస్ భారతికి షర్మిల కౌంటర్
- మోడీ తీరుపైనా ఘాటు విమర్శలు

7



## వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలు

- మాఫియా వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల వైకాపా పాలన
- శాండ్ మాఫియాతో కొట్టుకుపోయిన అన్నమయ్య డ్యామ్
- జల్‌జీవన్ మిషన్‌కు సహకరించని జగన్ సర్కార్
- పులివెందులలో అరటి రైతుల కోసం క్లస్టర్స్ ఏర్పాటు
- ఎపి అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఇప్పిస్తాం
- కలికిరి ఎన్నికల ప్రచార సభలో మోదీ విమర్శలు

7

# ఎన్నికల ప్రచారంలో..
# వేగం పెంచిన మోడీ

- తెలంగాణలో సుడిగాలి పర్యటనలు
- వేములవాడ, హన్మకొండ సభల్లో ప్రచారం
- ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోతకు కాంగ్రెస్ కుట్ర
- మతపరంగా ముస్లింలకు కోటా ఇచ్చేలా వ్యూహం
- రాజ్యాంగపరంగా దక్కిన రిజర్వేషన్లపై కాంగ్రెస్ కన్ను
- అయోధ్యలో రామాలయ తీర్పును సమీక్షిస్తే ఊరుకుందామా?
- ఆదానీ,అంబానీలపై నోరు మడతేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు
- డబుల్ ఆర్ టాక్స్‌కు చరమగీతం పాడుదామని పిలుపు



వేములవాడ/హన్మకొండ,మే8(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో మరో రెండుమూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో 400 సీట్ల టార్గెట్‌లో భాగంగా తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు గెలవడమే లక్ష్యంగా బిజెపి ప్రచారం ఉధృతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచారం చేపట్టారు. మంగళవారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోందని ప్రజలను హెచ్చరించారు.

## తెలంగాణ కోసం కొట్లాడే పార్టీ బిఆర్ఎస్



- పార్లమెంటులో మనోళ్లు ఉంటేనే హక్కులు సాధిస్తాం
- మల్కాజిగిరిలో రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు

మేడ్చెల్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ కోసం పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్ అన్నారు. పార్లమెంటులో మనోళ్లు డజను మంది ఉంటేనే కచ్చితంగా తెలంగాణ హక్కులు కాపాడతారు.. తెలంగాణకు నిధులు తెస్తారని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో దిగ్విజయంగా కొనసాగుతున్న కేసీఆర్ బస్సు యాత్ర బుధవారం మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని దుండిగల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. మల్కాజ్‌గిరిలో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు.మల్కాజ్‌గిరి పార్లమెంటులో టైగర్‌లాంటి ఎమ్మెల్యేలు ఉన్నారని కేసీఆర్ అన్నారు. కుత్బుల్లాపూర్‌లో 85వేల ఓట్లతో గెలిచిన వివేకానంద ఉన్నాడు.. కూకట్‌పల్లిలో 70వేల ఓట్లతో గెలిచిన మాధవరం కృష్ణారావు ఉన్నారు.. ఇలా అసెంబ్లీ ఎన్నికల ప్రకారం చూస్తుంటే బీఆర్ఎస్‌కు దాదాపు 4 లక్షల మెజారిటీ వస్తుందని అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి చాలా మంచి వ్యక్తి, నిజాయతీపరుడు అని పేర్కొన్నారు. ఆయనకు రాజకీయాల్లో ఎప్పుడూ అవకాశం రాలేదు. ఫస్ట్ టైమ్ మనం టికెట్ ఇచ్చి నిలబెట్టుకున్నామని తెలిపారు. ' రాగిడి లక్ష్మారెడ్డి ఒక సంస్థ పెట్టి లక్షలాది మంది ప్రజలకు న్యాయం చేసిండు. వాటర్ ట్యాంకర్లు పెట్టి ప్రజలకు నీళ్లు సప్లై చేసిండు. పేదింటి బిడ్డల పెండ్లిళ్లు చేసిండు. లక్ష్మన్న అని పిలిస్తే నేనున్నా అంటూ కదిలొచ్చే మనిషి రాగిడి లక్ష్మారెడ్డి. ' అని పేర్కొన్నారు. సభ్యత, సంస్కారం ఉన్న వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి అని అన్నారు. మల్కాజ్‌గిరిలో రాగిడి లక్ష్మారెడ్డి ఆల్రెడీ గెలిచిపోయిండు.. ఎలక్షన్ తేలిపోయిందని వ్యాఖ్యానించారు. వరుసపెట్టి చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్, గెలుస్తున్నాం.. పార్లమెంటు ఎన్నికల్లో డజనుకు పైచిలుకు సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు అర్థమయ్యిందని తెలిపారు. లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పేదరికం పోతే ఉచిత బియ్యం ఎందుకు

- మోడీ తీరుపై మండిపడ్డ విహెచ్

హైదరాబాద్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విరుచుకుపడ్డారు. 25 లక్షల మందిని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వాళ్ళను పైకి తీసుకువచ్చామని మోదీ అంటున్నారని.. అదే నిజం అయితే ఉచిత బియ్యం ఎందుకు ఇస్తున్నట్లని ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పుకోవడంలో విఫలం అవుతున్నామని చెప్పు కొచ్చారు. మోదీ పదేళ్లలో ఏం చేశారో చెప్పడానికి ఏం లేదన్నారు. మరోసారి మోదీ వస్తే.. అదానీ అంబానీలను కోటీశ్వరులు చేస్తారు తప్ప పేదలకు ఏం చేయరని విమర్శించారు.

## సీనియర్ ఐపిఎస్ ఎబివి సస్పెన్షన్ కొట్టివేత

- రెండోసారి ఎలా సస్పెండ్ చేస్తారని ప్రభుత్వానికి ప్రశ్న

వెంటనే పోస్టింగ్ ఇవ్వాలంటూ ఆదేశాలు



న్యూఢిల్లీ : సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్) కొట్టి వేసింది. రెండోసారి ఆయన సస్పెన్షన్ చట్టవిరుద్ధమని పేర్కొంది. ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండుసార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ జరిపిన క్యాట్.. ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని, సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.రక్షణ పరికరాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైకాపా ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన క్యాట్‌ను ఆశ్రయించిగా.. సస్పెన్షన్‌ను సమర్థించింది. అనంతరం ఆయన హైకోర్టుకు వెళ్లగా.. ఉన్నత న్యాయస్థానం సస్పెన్షన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ.. ఏబీ వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్ రద్దు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకనుగుణంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గతంలో ఏకారణంతో సస్పెండ్ చేశారో.. తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీంతో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. రెండోసారి సస్పెన్షన్ చట్టవిరుద్ధమని క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# శామ్ పిట్రోడావి ముమ్మాటికీ 'జాతి వివక్ష' వ్యాఖ్యలు

**వరంగల్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

మూడో విడత సార్వత్రిక ఎన్నికలతోనే ఎన్డీయే విజయం ఖాయమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వరంగల్ పరిధిలోని మామునూరులో నిర్వహించిన భాజపా ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన 'జాతి వివక్ష' వ్యాఖ్యలను ప్రధాని తీవ్రంగా ఖండించారు. శరీర రంగు చూపి ప్రజలను అవమానిస్తారా? అని మండిపడ్డారు. 'కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగానికి ఎలాంటి రక్షణ లేదు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని స్పష్టంగా ఉన్నా కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లకు కోతపెట్టి ముస్లింలకు ఇచ్చారు. ఎస్సీల విషయంలో ఆ పార్టీ వెనకడుగు వేసింది. దీనిపై నేనిచ్చిన వాగ్దానం నెరవేరుస్తా. తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ మంజూరు చేశాం. అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశాం. రెండోసారి వచ్చాక ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశాం. ఆ ఆదివాసీ బిడ్డను హస్తం పార్టీ వ్యతిరేకించింది. ఆమెను ఓడించాలని యత్నించింది. దేశాన్ని ఎటువైపు తీసుకెళ్లాలని ఆ పార్టీ చూస్తోంది? చాలా మంది ప్రజల శరీరరంగు నలుపు ఉంటుంది. దాని ఆధారంగా ఆ వ్యక్తి యోగ్యతను నిర్ణయిస్తారా? శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపు అని గుర్తించాలని మోదీ వ్యాఖ్యానించారు. దక్షిణాది ప్రజలు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శామ్‌పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన వేళ ప్రధాని ఈ విధంగా స్పందించారు. దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని.. శరీర రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే దాన్ని తానెప్పటికీ సహించబోనని ప్రధాని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎక్కడ గెలుస్తుందో భూతద్దంలో వెతకాల్సిన పరిస్థితి. ఆ పార్టీ హయాంలో రూ.వేల కోట్ల కుంభకోణాలు వెలుగుచూశాయి. ఇండియా కూటమి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను తీసుకువస్తామని చెబుతోంది. ప్రతి పార్టీకి ఒక్కో ప్రధాని ఉంటే దేశం బాగుపడుతుందా? రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసగించింది. రాష్ట్రంలో అ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయింది. ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట ప్రజల సొమ్ము దోపిడీకి గురవుతోంది. అందులో ఒక భాగం హైదరాబాద్.. మరో భాగం దిల్లీకి వెళ్తోంది. భారాస ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణానికి పాల్పడింది. ఆ పార్టీని రక్షించే పనిలో కాంగ్రెస్ ఉంది. కాళేశ్వరం పేరిట జరిగిన నష్టాన్ని ఇప్పుడు రైతులు భరించాల్సిన పరిస్థితి. అన్నదాతకు భాజపా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. రికార్డు స్థాయిలో వరి, పత్తి కొనుగోళ్లు చేశాం. అన్నదాతలకు కిసాన్ సమ్మాన్ నిధి అందిస్తున్నాం. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించాం. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసినా సరిగా నిర్వహించట్లేదని మోదీ అన్నారు.



# ఎన్నికల ప్రచారంలో వేగం పెంచిన మోడీ

**వేములవాడ/హన్మకొండ, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో మరో రెండుమూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో 400 సీట్ల టార్గెట్‌లో భాగంగా తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు గెలవడమే లక్ష్యంగా బిజెపి ప్రచారం ఉధృతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచారం చేపట్టారు. మంగళవారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోందని ప్రజలను హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోత పెట్టి ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, ఈ విషయంలో ఈ వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేశారు. ఇలాంటి రిజర్వేషన్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందు కు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తీరుతో ఓబీసీలకు నష్టం జరుగుతుందన్నారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టబడి ఉన్నామని అన్నారు. ఇకపోతే అయోధ్యలో భవ్యరామమందిరం నిర్మాణం చేపట్టామని, దీనిని కాంగ్రెస్ బహిష్కరించిందని అన్నారు. రామాలయానికి తెలంగాణ నుంచే ద్వారం అందిందని గుర్తించారు. అయితే అయోధ్య కేసును తిరగ దోడాలని కూడా చూస్తోందని అన్నారు. ఇది నకెంత అవమానమో గుర్తించాలని ప్రజలను మోడీ కోరారు. ఇది మీకు సమ్మతమేనా అని ప్రశ్నించారు. అలాగే ఇంతకాలం ఆదానీ, అంబానీల జపం చేసిన కాంగ్రెస్ ఎన్నికలు రాగానే వారిగురించి మాట్లాడడం లేదని, వారి నుంచి ఎంత ముట్టచెప్పుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడున్న ఒక ఆర్.. ట్యాక్స్ వసూలు చేసి, ఢిల్లీలో ఉన్న మరో ఆర్ కు కప్పం కడుతోందని ప్రధాని మోదీ అన్నారు. వేములవాడ రాజన్న సన్నిధిలో జరిగిన సభలో మోదీ నిప్పులు చెరిగారు. బీజేపీ వేములవాడ సభలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌పై ప్రధాని మోదీ చెలరేగిపోయారు. తెలంగాణ గట్టు మీద తమ ప్రత్యర్థులిద్దరూ ఒక్కటేనని చాటడానికి ఉదాహరణలు, పంచ్‌లతో ప్రధాని మోదీ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కలెక్షన్లలో ట్రిపుల్ ఆర్ సినిమాని డబుల్ ఆర్ ట్యాక్స్ మించిపోయిందని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ట్రిపుల్ ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. డబుల్ ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే ఆ విలువను దాటేసిందన్నారు. డబుల్ ఆర్ టాక్స్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలన్నారు. అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములంటూ ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇందుకు రెండు ఉదాహరణలు చెప్పారు.. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్- అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కామ్‌పై చర్యలు తీసుకోవట్లేదని ప్రధాని మోదీ ఆరోపించారు.అందుకే అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ తోడుదొంగలని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో వ్యవసాయ, ఆర్థిక సంఘాలని అణచివేసిందని.. మోదీ అన్నారు. ప్రజల ఆశీర్వాదం తో ఐదవ పెద్ద అర్థిక వ్యవస్థగా భారత్ అవతరిం చిందని.. 360 అర్టికల్ రద్దు, రక్షణ అయుధాలు దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగామని వివరించారు. మే 13న తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాపాలను కడిగి ఖతం చేయాలని..కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ బీజేపి అభ్యర్థులను గెలిపించాలని మోదీ కోరారు. ఈ మేరకు అబ్యర్థులను వేదికపై ప్రజలకు పరిచయం చేశారు. వీరిని గెలిపిస్తే నేరుగా తనకు మద్దతు తెలిపనట్లని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి మోడీ వచ్చి వెళ్లారని, తన నమస్కారం తెలిపి ఓటు అడగాలన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైం దన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. సభ ప్రారంభానికి ముందు శ్రీరాజరాజేశ్వరస్వామిని మోదీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటు న్నాం. కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత.. భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే.. నాణెళినికి బొమ్మాబొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ది కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా. అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్‌గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి దిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోందని మోదీ అన్నారు. ఇక్కడి నుంచి నేరుగా హన్మకొండ సమీపంలోని మడికొండలో నిర్వహించాన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు దూసుకెళ్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. దేశం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లొద్దన్నారు. కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఈ నగరాన్ని కాపాడాలన్నారు. వరంగల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబోతోందని చెప్పారు. నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే సీట్లు చూడాలంటే భూతద్దం సరిపోదని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా కూటమితో ఏడాదికో ప్రధాని మారుతారని చెప్పారు. ఏడాదికో ప్రదాని ఉంటే.. దేశం బాగుపడుతుందా? అని ప్రశ్నించారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దేశం ఆగం అవుతుందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ సమస్యలు ఉంటాయన్నారు. కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని చెప్పి.. దాన్ని పంద్రాగస్టుకు తీసుకెళ్లారని.. దేవుడిపై ఒట్లు వేస్తున్నారని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. తెలగాణ కోసం బలిదానాలు చేసిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ ఇచ్చిందా?, ప్రతి మహిళ ఖాతాలో రూ.2500 జమ చేసిందా అని ప్రశ్నించారు. అమరవీరుల కుటుంబాలకు ఇస్తామన్న 250 గజాల జాగ ఏమైందని ప్రధాని నిలదీశారు. రాష్ట్రంలో పవర్ కట్స్, నీళ్ల కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఇక్కడి నుంచి నిలబడ్డ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేశ్, డాక్టర్ సీతారామ్ నాయక్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే వేముల వాడ సభలో బండి సంజయ్, గోడం నగేశ్, గోమాస శ్రీనివాస్‌లను ప్రజలకు చూపుతూ అత్యదిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వీరిని తన ప్రతినిధులుగా గుర్తించాలన్నారు.

# కాంగ్రెస్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

- అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాద చేతుల్లోకి
- ఎంపి ధర్మపురి అర్వింద్ హెచ్చరిక

**నిజామాబాద్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెర్రరిస్ట్ సంస్థలన్నీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయని తెలిపారు. ముస్లింలంతా కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని సిమి ( స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా ) ప్రకటించిందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ధర్మపురి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలు బీజేపీకి, టెర్రరిస్టులకు మధ్య జరుగుతున్నాయనే సందేహాలు కలుగుతున్నాయని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. నిషేధిత సంస్థ సిమిపై 15 టెర్రరిస్ట్ కేసులు కూడా ఉన్నాయని వెల్లడించారు. పీఎఫ్ఐ, సిమికి కాంగ్రెస్ మాతృసంస్థగా మారిందని విమర్శించారు. ఆ రెండు సంస్థలు కూడా కాంగ్రెస్‌కు ఫండింగ్ చేస్తున్నాయని ఆరోపించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని ఆ సంస్థలే కంట్రోల్ చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల పీఎఫ్ఐకి అడ్డాగా, బోధన్ నకిలీ పాస్‌పోర్టులకు అడ్డాగా మారిందని అన్నారు. ఇలాంటి వారపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ సకల అవలక్షణాలు కూడా వస్తాయని అన్నారు. కేవలం కుటుంబ పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోందని మండిపడ్డారు.

# వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

- బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే
- పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు
- మోడీ మరోమారు గెలిస్తే..ఇక నిరంకుశ పాలనే
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి


**హైదరాబాద్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅ న్నారు. హైదరాబాద్ ప్రెస్÷–క్లబ్లోఓ నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి్గ÷రైయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మే । 9 । 2024


## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడు

- ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థుల బృందం



**పెబ్బేరు, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణ లో చెలిమిళ్ళకు చెందిన బోయ శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో తెలుసుకున్న మిత్రులు వీరితో పాటు చదువుకున్న శంకర్,పూర్వ విద్యార్థుల బృందం కలిసి బుధవారం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించారు. శంకరు పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో (బిల్ కలెక్టరు)గా విధులు నిర్వహిస్తున్నారు కొన్ని నెలల కిందట ఆరోగ్యం బాగాలేక పోవడంతో మిత్రుడు మంచం మిదే, ఉన్నట్లు తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరికొకరు కలుసుకుని డబ్బు జమ చేసి, తొందరగా కోలుకోవాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీరభోజ చారి, నాగేశ్వర్ రెడ్డి శ్యాంసుందర్ బాలరాజు శ్యాంసుందర్ చందన కుమార్ రెడ్డి మాధవరెడ్డి వెంకట్ రెడ్డి వెంకటేష్ కాజా గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా ఆదిబసవన్న దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 08 (పీపుల్స్ మోటిటేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వెలసిన ఆది బసవేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ముందుగా తెల్లవారుజామున శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం బి.లక్ష్మణ్ దాత సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, సభ్యులు రవి యాదవ్, యం.గంగాధర్ యాదవ్, కుమ్మరి క్రాంతి, రాముడు, లక్ష్మణ, రంగస్వామి, మహేష్, రాజు వెంకటేష్ , మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చే ఎన్డీఏ కూటమికి మాదిగల మద్దతు


- ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ జె. ప్రకాష్




**పత్తికొండ, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చే ఎన్ డి ఏ కూటమికి జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మాదిగల సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ తెలిపారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ కు సానుకూలంగా లేకపోవడంతో, మద్దతు ఇచ్చే తెలుగుదేశం పార్టీకి మాదిగల ఓట్లు వేయడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేఈ. శ్యాంబాబు, కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ల ను గెలిపించుకుందామన్నారు. ఈ సమావేశంలో తెదేపా ఎస్సీ సెల్ నాయకులు బోనాల కాశీనాథ్, జగ్గుల ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రగుడి కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సృష్టికర్త చంద్రబాబు





- సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి
- కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

**ప్యాపిలి, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం హుసేనాపురం ఊటకొండ గ్రామాలలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జయ సూర్య ప్రకాష్ రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కోసం అభివృద్ధి సృష్టికర్త చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించు కుందాం అని అన్నారు, బాబు సూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని హుసేనాపురం, ఊటకొండ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం వారికి ఘనంగా స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు, ఈ ఇంటింటి ప్రచారంలో సందర్భంగా ఇంటింటికి వెళ్లి వారు మాట్లాడుతూ మన రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించండి అని అన్నారు. అభివృద్ధి జరగాలంటే అభివృద్ధి సృష్టికర్త చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు, అబద్దపు హామీలన్నీ చెప్పి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు, ఆంధ్ర ప్రదేశ్ లో పరిశ్రమలు లేక యువతకు ఉద్యోగాలు దొరకక రాష్ట్రాన్ని వదిలిపెట్టి వేరే రాష్ట్రానికి వలస పోయే పరిస్థితి ఈనాడు ఏర్పడిందన్నారు, రైతులకు ఎటువంటి మేలు చేయకుండా నట్టేటిలో ముం చేశారన్నారు. అన్ని విధాలుగా అందరికీ అన్యాయం జరిగింది ఒక్క వైసీపీ ప్రభుత్వంలోనే అని తెలియపరిచారు, మళ్లీ మన రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న, రైతు రాజుగా బతకాలన్న, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న, రాష్ట్ర అభివృద్ధి జరిగి దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలవా లన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల న్నారు, టిడిపి అధికారం లోకి వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు, రైతులకు ఒక్కొక్క పాసుబుక్కుకు ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తారన్నారు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తార న్నారు. వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు, దివ్యాంగుల పెన్షన్ 6000 రూపాయలు ఇంటి దగ్గరకు వచ్చి అందిస్తాన్నారు. నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, 18 ఏళ్ళ నిండిన ప్రతి మహిళకు 1500 రూపాయలు అందిస్తారన్నారు. కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించి కృషి చేసే నాయకుడు దేశంలో మేధావి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో హుసేనాపురం చెన్నారెడ్డి, శ్రీనివాస్,తిమ్మారెడ్డి, గంగాధర్ రెడ్డి, ఊటకొండ గ్రామం నుండి కమతం పాపయ్య, నారాయణ, ప్రతాప్,పెద్దిరెడ్డి కుమారులు శంకర్ రెడ్డి,యల్లారెడ్డి, తిమ్మారెడ్డి, ప్రసాద్ యాదవ్, యర్రగొండ,జనసేనపార్టీ నాయకులు బ్రహ్మం, బిజెపి పార్టీ నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, కేసీ మద్దిలేటి, చంద్రపల్లి వై నాగేశ్వరావు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్,సీమ సుధాకర్ రెడ్డి, ఆర్ ఈ నాగరాజ్ గౌడ్, గండికోట రామసుబ్బయ్య, తొప్పెలశ్రీనివాసులు,రామారావు,దేవేంద్ర యాదవ్, పురుషోత్తం, రామిరెడ్డి, రామాంజి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బుజ్జమ్మఆధ్వర్యంలో వైసిపి నుండి టిడిపిలో 40 కుటుంబాలు చేరిక





- ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బుజ్జమ్మ

**దేవనకొండ, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం నందు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బుజ్జమ్మ ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపిలోకి 40 కుటుంబాలు చేరడం జరిగింది టిడిపిలోకి వచ్చిన కార్యకర్తలకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది తర్వాత ఇంటిట ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ గెలుపు కొసం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కప్పట్రాల భోజమ్మ దంపతులు మరియు ఎన్డీయే కూటమి అయిన జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు క్రమంలో పాల్గొన్నారు. దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఈ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ బాబును మళ్ళీ రప్పిదం బాబు వస్తున్నాడు నిశ్చింతగా ఉండండి అంటూ ప్రజలకు ధైర్యాన్ని నింపుతూ మన ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వీర భద్ర గౌడ్ మరియు ఎంపీ అభ్యర్థి పంచ లింగాల నాగరాజు గెలుపు కోసం రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలి అని ప్రజలను కోరారు.అలాగే బాబు వస్తున్నాడు అంటూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. మహిళా శక్తి.ఉచిత బస్సు ప్రయాణం. ఏడాదికి 3గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇచ్చి ప్రతి పట్టా ధార్ పాస్ బుక్ రైతు కు పెట్టుబడి కింద 20,000ఇస్తారు అని తెలిపారు. మొదటి సంతకం మెగా డీఎస్సీ మరియు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఈ టిడిపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్టర్ల బుజ్జమ్మ రామచంద్ర నాయుడు, మరియు ఎంపీటీసీలు మండల టిడిపి సీనియర్ నాయకులు సర్పంచులు నందమూరి అభిమానులు టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్న జర్నలిస్టులు

**పత్తికొండ, మే 8 (పీపుల్స్ మోటివేషన్):-**

మొట్ట మొదటిసారిగా జర్నలిస్టులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా పత్తికొండ నియోజవర్గంలో మొదటిసారి సద్వినియోగం చేసుకోవడమని జర్నలిస్టులు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మూడో రోజు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటును పత్తికొండ నియోజకవర్గ ఏపీడబ్ల్యూజే అధ్యక్షుడు తో పాటు ఏపీయూడబ్ల్యూజే నాయకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా జర్నలిస్టులు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడం వల్ల వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న గిడ్డయ్య.రంగన్న. నాగరాజు.హనుమంతు.నూర్ భాషా, లక్ష్మీనారాయణ,తాజ్ మహమ్మద్,చక్రాల రామాంజనేయులు,రాముడు.షాషావలి,పల్లె పవన్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జనసంద్రంలో భూసినే వీరుపాక్షి ఎన్నికల ప్రచార యాత్ర






**ఆలూరు, మే 8 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం లో హొళగుంద మండలంలో హెబ్బటం, వంద వాకిలి, గజ్జహల్లి, హొలగుంద గ్రామాల్లో విస్తృతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం బహిరంగ సభలో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి భూశినే విరుపాక్షి, ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. చేసిన హామీలను నమ్మొద్దు మంచి చేసి ఉంటే నాకు ఓటు వేయండి అని చెప్పే దమ్ము చంద్రబాబు నాయుడుకు ఉందా మంచి చేసి ఉంటే నాకు ఓటు వేయండి అని జగనన్న అడుగుతున్నాడు. 40 ఏళ్ల ఇండస్ట్రీలో అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు 2014లో చేసిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదని సంక్షేమ పథకాలు రావాలంటే జగన్ సీఎం కావాలి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి జరగాలన్న వ్యవసాయ రంగం అభివృద్ధి చెరగాలన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా ప్రతి పేదవాడికి వైద్యం చేరాలన్న సాంకేతిక విద్య విధానం అమలు జరగాలన్న 104, 108 సేవలు అందాలన్నా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమ్మ ఒడి, మహిళలకు చేయుట, దర్జీలకు ?10,000 మరియు నాయిర్ బ్రాహ్మణులకు 10,000 రూపాయలు, రజకులకు పదివేల రూపాయలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణంగా పదివేల రూపాయలు, నాడు నేడు కింద స్కూళ్లను పునర్మానం మరియు నూతన విద్య విధానంను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు ఆరోగ్యశ్రీ విధానం ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం ధీటుగా అందే విధంగా చూసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబం దేని తెలియజేశారు. ప్రతి పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చినది వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు ఇంటి వద్దకే రేషన్ బియ్యం వికలాంగులకు మరియు వితంతువులకు మరియు వృద్ధాప్య లకు మరియు వాలంటరీ వ్యవస్థ మరియు సచివాలయలు తీసుకువచ్చి గ్రామాల్లో సేవ అందించే అటువంటి సౌకర్యం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు మెడికల్ కాలేజీలు మరియు హాస్పటలు విలేజ్ కి లేనట్లు మౌలిక వసతులు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. చేనేత కార్మికులకు 25వేల రూపాయలు కాపు సామాజిక వర్గానికి సంబంధించినటువంటి ఆదుకున్న ఘనత మన జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారుస మన జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన మొత్తం హామీలను 99% పూర్తిచేసిన ఘనతమన జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు మన జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నోసార్లు బటన్ నొక్కారు జగన్మోహన్ రెడ్డి సీఎం కావడానికి ప్రతి ఒక్క పేదవాడు జగన్మోహన్ రెడ్డి కోసం రెండుసార్లు బటన్ నొక్కాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శశికళ సౌమ్య రెడ్డి, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్సీపి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీరభద్ర గౌడ్‌కి అఖండ స్వాగతం పలికిన ఆస్పరీ టౌన్


**ఆస్పరి, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆస్పరీ టౌన్ లో బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను నాయకులు, కార్యకర్తలు గ్రామంలోకి ఆహ్వానించి పెద్దఎత్తున సత్కరించారు. ఆస్పరీ మైనార్టీ నాయకులు పిట్టెల్ మబు తో పాటు దాదాపు 100 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చెరడం జరిగింది. వారందరికీ వీరభద్ర గౌడ్ కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. తరువాత ఇంటింటి ప్రచారం మొదలుపెట్టడం జరిగింది. ప్రచారంలో జనం మెచ్చిన యువనేతకి జనం నీరజనం పలికారు. హాలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. యువతకు మంచి జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని తెలిపారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయిం అధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. దేవనకొండ మండలంలో కుంకనూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా మాట్లాడుతూబాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుతు టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ఈకార్యక్రమంలో కుంకనూరు గ్రామ టీడీపీ నాయకులు,మండల వివిధ గ్రామాల ప్రజలు ఆయాగ్రామాల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వర్షంలోనూ గౌరు చరితారెడ్డి రెడ్డి ఎన్నికల ప్రచారం





**ఓర్వకల్లు, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం మీది వేముల గ్రామంలో బుధవారం రాత్రి పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి వర్షంలోనూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే రానున్న ఎన్నికల్లో పాణ్యం లో విజయం సాధించి సంక్షేమం ,అభివృద్ధిని, జోడెద్దుల బండిల మీ ముందుకు తీసుకొస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, కర్నూల్ పార్లమెంటు ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఉయ్యాలవాడ గ్రామ నాయకుడు పల్లె రమణారెడ్డి, కృష్ణయ్య చౌదరి, మని మోహన్ రెడ్డి, మీది వేముల గ్రామ నాయకుడు రామాంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, ఖ్యాతం వెంకటేశ్వర్లు, బుక్కరాముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా... మంకె వెంకటేష్

- స్వతంత్ర అభ్యర్థి మంకే వెంకటేష్.



**పత్తికొండ, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంకె వెంకటేష్ అను నన్ను నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బుధవారం కొండ గేరి, ఎస్సీ కాలనీ, చాకలి వీధులలో విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన గుర్తు విజిల్ అని, విజిల్ గుర్తుపై తమ అమ్యూలమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హనుమంతు, ఉరుకుందు, పంపరాజు, సుంకన్న, లక్ష్మన్న, బజారి, రవి, కళ్యాణ్, నరసప్ప, వెంకటరాముడు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే మహిళలకు భవిష్యత్తు

- చంద్రబాబు నాయుడు తోనే యువతకు ఉద్యోగ భవిష్యత్తు






**ఆస్పరి, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆస్పరీ టౌన్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ గళం యువతతో, మహిళలతోనూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. తరువాత ఇంటింటి ప్రచారం మొదలుపెట్టడం జరిగింది. ప్రచారంలో జనం మెచ్చిన యువనేతకి జనం నీరజనం పలికారు. హాలో ఏపీ... బాయ్ బాయ్ వైసిపి.. అంటూ ఉత్సాహంగా ప్రసంగించారు. యువతకు మంచి జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని తెలిపారు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే అది టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామలలో ప్రజల సమస్యలు అడిగి తెలుకున్నారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే, తమ సమస్యలను తీరుస్తామని అని తెలిపారు. సైకిల్ గుర్తుకి ఓటు వేసి, వేయిం అధిక మెజార్టీతో గెలిపించాలనఎన్నికల ప్రచారం లో భాగంగా మాట్లాడుతూబాబు ని మళ్ళీ రప్పిద్దాం అంటూ నినాదం ప్రతి ఇంటికి తిరుగుతు టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలు టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు. ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపించును మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో జనసేన ఆలూరు ఇంఛార్జి వేంకప్ప, బిజెపి తాలూకా నాయకుడు వెంకటరముడు, టీడీపీ కార్యకర్తలు అలాగే నందమూరి, నారా అభిమానులు, బివి అభిమానులు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మే । 9 । 2024



## బైరెడ్డి శబరికే మా ఊరి మద్దతు



**నంద్యాల, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి కే మా గ్రామం మద్దతు అని బనగానపల్లె మండలం చెరువుపల్లె గ్రామ సర్పంచ్ షేక్ షావలి అన్నారు. బుధవారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో చెరువుపల్లె గ్రామస్తులు బైరెడ్డి శబరితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ.. చెరువుపల్లి నుంచి సొంత వాహనాల్లో నంద్యాలకు వచ్చి తనకు మద్దతు ప్రకటించిన గ్రామ సర్పంచ్ షేక్ షావలితో పాటు గ్రామ పెద్దలకు ధన్యవాదములు చెప్పారు. కేంద్రం నుంచి నేరుగా గ్రామ సర్పంచ్ అకౌంట్ కు నిధులు వచ్చేవని, రాష్ట్రంలో జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం సర్పంచ్ నిధులు కూడా జగన్ పథకాలకు మళ్లించి గ్రామభివృద్ధి కుంటుపడేలా చేశారన్నారు. గ్రామాలకు నిధులు తెచ్చి అభివృద్ధి చేసే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకునేందుకు కలిసికట్టుగా ఈ ఐదు రోజులు పనిచేయాలని వారికీ సూచించారు. గ్రామ పెద్దలు సాకే చంద్రుడు, రాజమ్మగారి పెద్దబాషా, గొల్ల వెంకటసుబ్బయ్య, చిన్నస్వామి, ఆదిరెడ్డి, సాయిబాబా తదితరులు బైరెడ్డి శబరితో సమావేశమైయ్యారు.

## టిడిపిలో చేరిన ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ బీసీ సెల్ కోఆర్డినేటర్



**కర్నూలు, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ బీసీ సెల్ కోఆర్డినేటర్ జి. నాగరాజు యాదవ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో ఆయన టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుండి తాను పార్టీలో ఉన్నప్పటికీ అవమానాలే పడ్డానన్నారు. వైసీపీలో బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు. ప్రజాసేవ కోసం పరితపిస్తున్న టి.జి భరత్ నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. టి.జి భరత్ విజయం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుండి ఉన్న నేతలకు సైతం ఆ పార్టీలో న్యాయం జరగలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేస్తామని చెప్పుకుంటున్నారే కానీ చేతల్లో మాత్రం అలా జరగడం లేదన్నారు. కేవలం పదవులిచ్చి పవర్ లేకుండా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ నుండి తమ పార్టీలోకి చేరుతున్న నాయకులు ఎలాంటి కండిషన్లు లేకుండా స్వచ్ఛందంగా వస్తున్నట్లు తెలిపారు. బీసీలంటేనే టిడిపి అన్నారు. ఈ ఐదేళ్లలో జరిగిన పరిస్థితులు అందరూ గ్రహిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని టి.జి భరత్ తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సిటీ సేవాదల్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ, ప్రవీణ్, శేఖర్, సురేష్, ఇక్బాల్, వేణు, నాసిర్, మౌలాలి, ఖాదర్, ఇంతియాజ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జమీలా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం

**హైదరాబాద్, మే 08 (పీపుల్స్ మోటిటేషన్):**

హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు కూలీలు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్షు (4), ఖుషిగా గుర్తించారు. బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# భక్తి శ్రద్ధలతో చండీ సహిత సుదర్శన హెూమం





- **హెూమంలో పాల్గొన్న బైరెడ్డి శబరి దంపతులు**

**నంద్యాల, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, నంద్యాల భగవత్ సేవా సమాజ్ ల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శ్రీ మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శనహెూమం జరిగింది. బుధవారం నంద్యాల సంజీవనగర్ శ్రీకోదండరామాలయం ప్రాంగణంలో వేదపండితులు సుధీంద్రాచార్యులు, పవన్ శర్మ ల పర్యవేక్షణలో వేదపండితులు చండీ సహిత సుదర్శన హెూమం వేదొక్తంగా నిర్వహించారు. శ్రీ మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శన హెూమంలో నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి, ఆమె భర్త శివచరణ్ రెడ్డిలు అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బైరెడ్డి శబరి దంపతులకు వేదపండితులు అర్చన, అభిషేకం, కంకణధారణ, హెూమం పూజలు చేయించి పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్. బైరెడ్డి శబరి, శివచరణ్ రెడ్డిలు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలతో పాటు లోక కళ్యాణం కోసం నంద్యాలలో శ్రీ మహారాజ యోగరుద్ర పాశుపత చండీ సహిత సుదర్శన హెూమం భక్తి శ్రద్ధలతో, వేదపండితులచే నిర్వహించడం జరిగిందన్నారు. విశేషపూజల అనంతరం రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వెంకటరామాంజి, ప్రధాన కార్యదర్శి నగరడోన సుధీర్ శర్మ, మల్లిక, రేణుకలు బైరెడ్డి శబరి దంపతులను ఆశీర్వదించగా, బైరెడ్డి శబరి దంపతులు వేదపండితులను, భగవత్ సేవాసమాజ్ కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ పూజల్లో రిటైర్డ్ న్యాయమూర్తి శివప్రసాద్, గాజులపల్లి రవినాథరావు, భరధ్వాజ శర్మ, రావినూతల దుర్గాప్రసాద్, బాలమురళికృష్ణ, మనోహర్ శర్మ, అనుపూరు సాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికి ఒంటిమిట్ట శ్రీసీతా రాముల వారి తలంబ్రాలు, అక్షింతలు అందజేసారు. భక్తులకు తీర్థప్రసాదం, అన్నదానం చేశారు.




# జగన్ నియంత పాలనతో రాష్ట్రం మరింత నాశనమైంది









- **నాయకులకు భారీ స్వాగతం పలికిన టిడిపి, జనసేన , బీజేపీ శ్రేణులు**
- **పదేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని విభజించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసింది**
- **టీడీపీ మ్యానిఫెస్టో పేదలను దనికులను చేసేలా ఉంది**
- **వైసీపీ మ్యానిఫెస్టో మాత్రం కొత్త బాటిల్ లో పాత నీరు పోసినట్టుంది**
- **టిడిపి, వైసిపి మ్యానిఫెస్టోలను ప్రజలు చూసిన తరవాత వైసిపి మ్యానిఫెస్టోను మురికి కాలువలో పడేస్తారు**
- **వైకాపా ప్రభుత్వం గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కూడా కలిపించలేదు**
- **తాను గెలిచిన తరవాత జిల్లాను అభివృద్ధి చేస్తా..బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

పదేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని విభజించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్నీ సర్వ నాశనం చేస్తే.. జగన్ ఈ ఐదేళ్ల నియంత పాలనతో రాష్ట్రాన్ని మారింత నాశనం చేసాడని కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు ఆరోపించారు..కర్నూలు జిల్లా గూడూరు మండలం లోని చనుగొండ్ల, ఖానాపురం గ్రామాల్లో కోడుమూరు టిడిపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరిలతో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత అన్ని కోల్పోయి అనాధగా మారిన ఆంధ్రప్రదేశ్ ని , ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రబాబు తన విజనరితో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ తన విధ్వంస, అవినీతి పాలనతో రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించడాని మండిపడ్డారు.. ఇక పేదలను దనికులను చేసే విధంగా టీడీపీ మ్యానిఫెస్టోను రూపొందిస్తే, వైకాపా మ్యానిఫెస్టో మాత్రం కొత్త బాటిల్ లో పాత నీరు పోసినట్టు ఉందని విమర్శించారు..టీడీపీ, వైకాపా మ్యానిఫెస్టోలను పక్క పక్కన పెడితే వైకాపా మ్యానిఫెస్టోను మురికి కాలువల్లో పాడేస్తారన్నారు.. ఇక్క వైసీపీ నాయకుల తమ జేబులు నింపుకున్నారే తప్పా గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కూడా కలిపించలేదని మండిపడ్డ నాగరాజు.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.



# వీరశైవులకు అండగా తెలుగుదేశం.. కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

- **వీరశైవుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బస్తిపాటి నాగరాజు, టి.జి భరత్**

**కర్నూలు, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

వీరశైవులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లో నిర్వహించిన వీరశైవుల ఆత్మీయ సమవేశంలో ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ వీరశైవులను ఓబీసీల్లో చేర్చేందుకు తమ ప్రభుత్వం వచ్చాక చొరవ తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి కావాలన్నా, హైదరాబాద్ లాంటి రాజధాని కావాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత వైసీపీ పనైపోతుందన్నారు. కర్నూల్లో వీరశైవులకు ముందుండి సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. శ్రీశైలం పాదయాత్ర వెళ్లే వీరశైవుల కోసం తమ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ వసతి సౌకర్యం ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. దీంతో పాటు కర్నూల్లో వీరశైవుల కోసం కమ్యూనిటీ హాల్ కట్టించేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. నగరంలో బసవేశ్వరస్వామి విగ్రహం తప్పకుండా ఏర్పాటుచేయిస్తానన్నారు. ఐదేళ్లలో కర్నూలుకు మంచి అభివృద్ధి అందిస్తానని మాటిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వీరశైవులందరూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర కన్వీనర్ శివరాజ్, వీరశైవ ఐక్యవేదిక అధ్యక్షులు మల్లికార్జునప్ప, ఐక్యవేదికప్రధాన కార్యదర్శి చంద్రశేఖరప్ప, ఉపాధ్యక్షులు వీరశేఖరప్ప, పవన్, మల్లికార్జునయ్య, కుమార్, మహేష్, చంద్రశేఖరయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# తెలుగుదేశాన్ని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం






- **కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**
- **పూలబజార్, మించిన్ బజార్లో టి.జి భరత్ భరోసా యాత్ర**

**కర్నూలు, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని వన్ టౌన్, పెద్ద అమ్మవారిశాల, పూల బజార్, మించిన్ బజార్‌లలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర చేపట్టి ప్రజలను కలిశారు. ఈవీఎం మిషన్‌లో 3వ నంబర్‌లో సైకిల్ గుర్తు ఉంటుందని ఆయన ప్రజలకు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కర్నూల్లో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే స్థానికంగా ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి నగరాన్ని స్మార్ట్ సిటీ చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకొచ్చి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ప్రజల ఆదాయం పెరిగేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేస్తేనే సరైన నాయకుడు గెలిచేందుకు అవకాశం ఉంటుందని టి.జి భరత్ ప్రజలతో చెప్పారు.

# రాక్షస పాలనకు చరమగీతం పాడాలి





**ఓర్వకల్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్ మండలం పూడిచెర్ల కేతవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి బుధవారం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చింతా సురేష్ బాబు, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, పాలకొలను సుధాకర్ రెడ్డి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షుడు శ్రీరాములు, నవ్యాంధ్ర జేఏసీ అధ్యక్షుడు అయ్య స్వామి, పూడిచెర్ల మాజీ సర్పంచ్ శివుడు, తిరుపాలు ,రాజన్న జనసేన గ్రామ నాయకుడు రవి, కేతవరం గ్రామ నాయకులు నాగేశ్వర్ రెడ్డి ,పరమేష్, వెంగన్న ,బాలిరెడ్డి బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు నిధుల విడుదల

- **హైకోర్టులో ప్రభుత్వానికి దక్కని ఊరట**

**అమరావతి, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

ప్రభుత్వ పథకాలను నిధులు విడుదల చేయాలంటూ ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి నిరాశ ఎదురైంది. లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలకు కూడా నిధులు నిలిపివేయడం తగదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. అయితే నిన్ననే ఈ అంశంపై విచారణ జరిగిందని హైకోర్టు చెప్పింది. బుధవారం దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై విచారణను గురువారానికి వాయిదా వేస్తూ హైకోర్టు నిర్ణయించింది. కాగా తాము పథకాలను ఆపి వేయలేదని, అత్యవసరంగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని మాత్రమే తాము వివరణ అడిగామని ఎన్నికల కమిషన్ న్యాయవాది వాదనలు వినిపించారు. జస్టిఫికేషన్ ఇచ్చి మరోసారి విజ్ఞప్తి చేయాలని ప్రభుత్వాన్ని నిన్న హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ రోజు (బుధవారం) లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది.కాగా ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలకు నిధులు నిలుపుదల చేయాలంటూ ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

# రేషన్ కార్డులు..ఆ తరవాత ఇందిరమ్మ ఇళ్లు

- **కొంచెం ఓపిక పడితే అన్ని వస్తాయన్న శ్రీధర్ బాబు**
- **గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని పిలుపు**



**పెద్దపలి, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

రేషన్ కార్డ్ ఇచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కొంత ఓపిక పట్టండని కోరారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. మంథనిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని వంశీ ఒక యువకుడు, చదువుకున్న వ్యక్తిని అన్నారు. పదిమందికి మంచి జరుగుతుందా అని చూసినోడే ప్రజా నాయకుడని చెప్పారు. కుల బలం, మతబలంతో ఈరోజు తాము రాజకీయాల్లో ఉండాలని రాలేదని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన మూర్ఖత్వాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తాస్తున్నామని అన్నారు. న్యాయంగా పోయే ఎవరిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టదని చెప్పారు. నాలుగున్నర సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటదని మీరు కాంగ్రెస్ పార్టీ కాకుండా వేరే ఒక పార్టీకి ఓటు వేస్తే వృధాగానే పోతుందని అన్నారు. అభివృద్ధి జరగాలంటే యువకుడైన మన వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మోసం చేసి బీజేపీ రెండుసార్లు గద్దెనెక్కిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఎంపీగా గడ్డం వంశీని గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తారన్నారు. పెద్దపల్లిలో ఇవాళ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. శ్రీరాముని తలంబ్రాలు పంపిణీ బీజేపీ ఎన్నికల స్టంటేనన్నారు. మోడీ పాలనలో ధరలు పెరిగాయన్నారు. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ సెమీ ఫైనల్లో కేసిఆర్ను ఓడించినట్లుగానే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటే అన్నారు. వంశీకృష్ణ ను గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు మాట్లాడుతూ వంశీ గెలిచిన తర్వాత పెద్దపల్లి పార్లమెంటులో ఇండస్ట్రియల్ పార్కు నూటికి నూరు శాతం తీసుకువస్తామన్నారు. అనంతంర పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తనను గెలిపిస్తే పెద్దపల్లికి ప్రభుత్వ రంగ సంస్థలను తీసుకువస్తానని స్పష్టం చేశారు.

# కెసిఆర్ కొత్త నాటకాలతో వస్తున్నారు

**ఎన్నికట్టలు తీసుకుని వెంకట్రామిరెడ్డికి సీటు ఇచ్చారు**

**మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించిన రఘునందన్**

**సిద్ధిపేట :** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నయా నాటకాలకు తెర లేపుతున్నారని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రఘునందన్ రావు దుబ్బాకలో ఓడిపోతే కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని అన్నారు. పోలీసులతో డబ్బులు పంచి గెలిచినందుకు కేసీఆర్‌కు సిగ్గు ఉండాలంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకట్ రాంరెడ్డి ఎన్ని కట్టలు కట్టించినందుకు మెదక్ సీటు ఇచ్చావ్ కేసీఆర్ అని నిలదీశారు. కేసీఆర్ డబ్బులు ఇచ్చి గెలిచారని రాధ కిషన్ రావు చెప్పలేదా అని ప్రశ్నించారు. దుబ్బాక బై ఎన్నికల్లో నిన్ను, నీ అల్లున్ని కొట్టలేదా కేసీఆర్ అంటూ నిలదీశారు. సిద్దిపేట జిల్లాలలో వంద మంది తనలాంటి జీవితాలను కేసీఆర్ ఆగం చేశారని మండిపడ్డారు. మెదక్‌తో కేసీఆర్‌కు పేగు బంధం ఉన్నదని సెంటిమెంట్ పండిస్తున్నారన్నారు. కేసీఆర్‌కు తెలంగాణ పౌరుషం ఉంటే డబ్బులు పంచలేదని వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులకు కేసీఆర్ ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కేసీఆర్ కామారెడ్డిలో, కూతురు నిజామాబాద్‌లో చెల్లలేదని.. కొడుకు ఎంపీగా పోటీకి ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్ రావుఃకు వెంకట్ రాంరెడ్డి బినామీ కాదని చెప్పాలని డిమాండ్ చేవఆరు. కేసీఆర్‌కు వెంకట్ రాంరెడ్డి ముద్దు అయితే శ్రీకాంత్ చారి తల్లికి ఎందుకు సీటు ఇవ్వలేదన్నారు. రఘునందన్ రావు మెదక్ ఎంపీగా గెలవడం ఖాయం... మిమ్మల్ని శ్రీ కృష్ణ జన్మస్థలంకు పంపడం ఖాయం అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## పెద్దపల్లిలో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- గడ్డం వంశీకి మద్దతుగా పురణం ప్రచారం

**మంచిర్యాల, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే పెద్దపల్లి నియోజకవర్గం ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్ అన్నారు. చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వంశీ తరపున జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం కాకా ఫ్యామిలీ కృషి చేస్తోందన్నారు. కాకా కుటుంబం ఏనాడు కమీషన్ల కోసం ఆశపడలేదని, వారు ప్రజాసేవ కోసం రాజకీయాల్లో ఉన్నారన్నారు. పదవులు ఉన్నా లేకున్నా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించారని చెప్పారు. వంశీ గెలిస్తే యువతకు, నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలు కల్పించవచ్చని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లీడర్ల మాయమాటలు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

- అబద్దాల ప్రచారంతో విమర్శలు దారుణం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్దాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు. ప్రతి పబ్లిక్ మీటింగ్‌లో గాడిద గుడ్డుతో వస్తుంటే.. రేవంత్ రెడ్డి పార్టీ గాడిద గుడ్డు పార్టీయా? ఆయన గుర్తు గాడిద గుడ్డా? అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు. బీజేపీ రిజర్వేషన్లను తీసేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కూడా కిషన్‌రెడ్డి స్పందించారు. రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను తొలగించబోమని ప్రధాని మోదీ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని ధ్వజమెత్తారు. బీజేపీని.. కురే కురే బీజేపీ అని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్లపై కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చిల్లర గాడు! అన్ని చిల్లర మాటలు మాట్లాడుతారని అని మాస్ సెటైర్లు విసిరారు. కేటీఆర్ పేరు కూడా ఉచ్చరించడం కూడా తనకు ఇష్టం ఉండదని.. అందుకే ఎప్పుడూ ఆయన పేరు ప్రస్తావించనని అన్నారు. కేటీఆర్ కామెంట్లపై తాను స్పందించనని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ లబ్దిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు.కాంగ్రెస్ 'రిజర్వేషన్' ప్రచారం ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అని కొట్టిపారేశారు. వెనుకబడిన వర్గాలనుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చారని.. రిజర్వేషన్లు తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందని చెప్పు కొచ్చారు. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. దేశం, రాష్ట్రంలోఅత్యధిక స్థానాలు బీజేపీ గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ పట్ల విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు అంత సానుకూలంగా మారుతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు అవకాశం ఇచ్చారని అన్నారు. అంతకుముందు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉందని అన్నారు. ఈసారి మెజార్టీ ఓట్లు, సీట్లు బీజేపీకే వేయాలని నిశ్చయించుకున్నారని చెప్పుకొచ్చారు.ఇది చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాల్లో ఈ అసహనం కనబడుతోందన్నారు. బీజేపీ ప్రచారానికి ఊరూరా అద్భుతమైన స్పందన వస్తోందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి.. బీజేపీకే తమ ఓటని చెబుతున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మోత్కుపల్లి కాదు..ఊసరవెల్లి

**హైదరాబాద్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తన ఇంటి పేరును 'ఉసరవెల్లి'గా మార్చుకుంటే పేరుకు తగినట్టు అర్థవంతంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి.శ్రీశైలం వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మోత్కుపల్లిపై శ్రీశైలం నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తీవ్రంగా దుర్భాషలాడుతూ మోత్కుపల్లి ట్విట్టర్‌లో చేసిన పోస్టుపై శ్రీశైలం అభ్యంతరం వ్యక్తం చేశారు.

# వ్యతిరేకులను నరికేయండి

**కడప, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

ఓటమి భయంతో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి ఊరు దాటేందుకు సిద్ధమయ్యారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. దీని కోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారన్నారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాష్‌రెడ్డి ఉన్నారని.. ఎంపీగా ఆయన గెలిస్తే నేరం గెలిచినట్లేనన్నారు. కడపలో వైకాపా సింగిల్ ప్లేయర్ అంటూ ఇటీవల సీఎం జగన్ సతీమణి వైఎస్ భారతి చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. వాళ్లే అధికారంలో ఉండాలి.. వాళ్లకు వ్యతిరేకంగా ఉన్నవాళ్లందరినీ నరికేయాలి.. వాళ్లే సింగిల్ ప్లేయర్‌గా ఉండాలి.. భారతి స్ట్రాటజీ ఇదేనా? గొడ్డలితో మిగతా వాళ్లనూ నరికేయండి.. అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్. ప్రజలకు ఎంపీ అందుబాటులో ఉండాలంటే నాకు ఓటెయ్యండి. మీ ఎంపీని జైలులో కలవాలంటే అవినాష్‌రెడ్డికి ఓటెయ్యండి. దేవుడు మా వైపే ఉంటాడు.. గొడ్డలితో నరికే వాళ్ల వైపు కాదు' అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి షర్మిల రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని కోరారు. ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. 10 ఏళ్లలో మోదీ చేసిన మోసాలపై 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు షర్మిల చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ,తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తో పొత్తుపెట్టుని.. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డితో ఏ పొత్తు లేదన్నట్టుగా సభల్లో ఆయనను దూషిస్తున్నారని షర్మిల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ తిప్పలన్నీ కేవలం మైనారిటీ ఓటు బ్యాంక్ కోసం ఆయన చేస్తున్నారని ఆరోపించారు. అంటే హిందూ , టీడీపీ , బీజేపీ ఓటు బ్యాంక్ ఇన్టాక్టుగా చంద్రబాబు పొత్తుతో ఉండాలని.. మిగతా మైనారిటీ ఓటు బ్యాంక్ అంతా జగన్ కార్నర్ చేసుకోగలిగితే.. ఈ రెండు ఓటు బ్యాంక్‌లు మళ్లీ మోదీకే లబ్ది చేకూరాలన్నది ప్రధాని స్టాట్రజీ అని షర్మిల వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీగారు.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పిచ్చోళ్లు కాదు.. ప్రజల గుండెచప్పుడు ఒకసారి వినండి'.. అంటూ షర్మిల టేప్ రికార్డర్ ఆన్ చేశారు. మన్‌కీ బాత్‌లో మోదీ ప్రసంగిస్తుంటారని, ఈ విధంగా ఆయనకు చెబితే అర్థమవుతుందని తమకు అనిపించిందని ఆమె అన్నారు. ఏపీ మన్‌కీ బాత్ ఒకసారి ప్రధాని చెవిలో పడితే బాగుంటుందని ఆమె అన్నారు. 'గత పదేళ్లుగా ఏపీ ప్రజలకు అన్యాయం చేశారని, కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాని మోదీపై పదేళ్లకుగానూ పది చార్జస్‌తో ఒక చార్జ్ షీటు మీకు పంపిస్తున్నాం.. అది మీరు చదవండి.. మీ మీద పది అభియోగాలు ఏమున్నాయో ఒక సారి అర్థం చేసుకోండి.. ఆ చార్జ్ షీటు ప్రకారం ఏపీ ప్రజలకు లిఖితపూర్వంగా క్షమాపణ లేఖ రాసి.. రాష్ట్ర ప్రజల హక్కులన్నీ కాపాడతామని ఆఫిడవిట్ రాసిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని' షర్మిల అన్నారు.

# అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్

- మోసపూరిత హామీలతో గద్దెనెక్కారు
- 12 ఎంపి సీట్లు గెలిపిస్తే మళ్లీ కెసిఆర్ చక్రం తిప్పుతారు
- నాగర్ కర్నూల్ ప్రచారంలో కెటిఆర్

**నాగర్‌కర్నూల్, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేతకాని ఎన్నో హామీలు ఇచ్చారని.. మహిళలకు రూ.2500, పెద్ద మనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అంటే ప్రజలు నమ్మారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సహా ఇక్కడి ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల్లో తాము ఐదు గ్యారంటీలు అమలు చేశామని అంటున్నాడని.. రైతుభరోసా, రుణమాఫీ, రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి రోడ్ షో లో పాల్గొని కేటీఆర్ ప్రసంగించారు. స్కూటీలు లేవు గాని...కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైంది. సిగ్గు లేకుండా ఐదు గ్యారంటీలు అమలు చేసిన అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేది. రేవంత్ రెడ్డివి అన్ని రోత మాటలే. ఆయన మాటలు వింటుంటే ఈయన మన ముఖ్యమంత్రా అని బాధనిపిస్తోంది. మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు. సీఎం చేసే పనులా అవి? కాంగ్రెస్ కు ఓటు వేస్తే మేము ఏ హామీలు అమలు చేయకున్నా సరే ప్రజలు మాకే ఓటు వేశారని రేవంత్ రెడ్డి అంటాడు. హామీలు అమలు చేయకపోయినా ఓటు వేస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగ్గొడతాడు. చోటా భాయ్ కాంగ్రెస్, బడే భాయ్ బీజేపీతో మనకు పోటీ అని అన్నారు. మో అంటే నరేంద్రమోడీ కాదు...నమ్మించి మోసం చేసే వ్యక్తి. రైతుల ఆదాయం డబుల్, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ఐదు ట్రిలియన్ డాలర్లు, బు÷-లలెట్ ట్రైన్ అన్నాడు. ఒక్కటైనా అయ్యిందా? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇయ్యలే. కృష్ణా నీళ్ల వాటా తేల్చలేదు. ఒక్క పని చేయకుండానే ఓటు వేయమంటారు. ఎందుకంటే గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ గారు కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులను పూర్తి చేసిండు. వాటికి కూడా దేవుళ్ల పేర్లు పెట్టిండు. బీజేపోళ్లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర కూడా చేస్తున్నారు. అబ్ కీ బార్ 400 అంటున్నారు బీజేపోళ్లు. మరి ఆయన మళ్లీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ను రూ.400 చేస్తడు. సిలిండర్ 1200 లు చేసిన సరే ప్రజలు నాకే ఓటు వేస్తరని ధరలు మరింత పెంచుతాడు. మోదీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్? ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు.

రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ.పద్నాలున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. పేదలను కొట్టిండు. పెద్దలకు పెట్టిండు. కాకులను కొట్టిండు...గద్దలకు పెట్టిండు. సరిగ్గా ఐదు నెలల కింద జైపాల్ యాదవ్ అన్నను గెలిపించాలని కోరాం. కానీ మీకు ఏం కోపం వచ్చిందో గెలిపియలే. మా ఎమ్మెల్యే ఓడిపోతాడు కానీ..కేసీఆరే సీఎం అవుతారని భావించారు కదా? కల్వకుర్తిలో గతంలో పార్టీ తరపున ఏమైనా తప్పులు జరిగి ఉంటే మనసులో నుంచి వాటిని తీసేయండి. కరెంట్ కష్టాలు, మోటార్లు కాలే సమస్య మొదలైందా? మార్పు బాగుందా? అని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అనుకునేటోళ్లకు మంచి ఉపాయం చెబుతా. 10-12 సీట్లు ఇస్తే మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. గుంపు మేస్త్రి ఇంటికి పోతాడు. ప్రభుత్వాన్ని నడుపుడంటే పాన్ డబ్బా నడిపినట్లు కాదు రేవంత్ రెడ్డి. పరిపాలన అంటే మాటలు చెప్పినంత సులభం కాదు. ఒక్కసారి మనం మోసపోతే మన తప్పు. రెండోసారి కూడా మోసపోతే అది మన తప్పే అవుతుంది. అధికారిగా అద్భుతాలు సృష్టించిన మొనగాడు మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు. ఇలాంటి చదువుకున్న వ్యక్తి పార్లమెంట్ లో ఉంటే మన గౌరవం పెరుగుతుంది. ఎనిమిదేళ్లు సర్వీసు ఉన్నప్పటికీ ప్రజా సేవ కోసం బీఆర్ఎస్ ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్నో పదవుల ఇస్తామని ఆశ చూపిన సరే ఆయన బీఆర్ఎస్ లో చేరిండు. కనుక ఓటు వేసే ముందు తప్పకుండా ఆలోచించాలె ఓటు వేయాలె' అని కేటీఆర్ మాట్లాడారు.

# వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలు

**అన్నమయ్య, మే 08 (పీపుల్స్ మోటివేషన్):**

పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం లక్ష్యంగా వైసీపీ సర్కార్ పనిచేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఐదేళ్లలో రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని.. వైసీపీ మంత్రులు గుండాగిరి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఇక వారి ఆటలు సాగవని, వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయ్యిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. జల్ జీవన్ మిషన్‌కు జగన్ సర్కార్ సహకరించలేదని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. శాండ్ మాఫియాతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. రాయలసీమలో అపార ఖనిజ సంపద ఉందన్నారు. పర్యాటక రంగానికి అవకాశం ఉందని ప్రధాని మోదీ వివరించారు. పులివెందులలో అరటి రైతుల కోసం క్లస్టర్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏపీకి బుల్లెట్ ట్రైన్ ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో చేపట్టిన మంచి పనులను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తానని చెబుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. రామమందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా వెనక్కి తీసుకుంటానని చెబుతోందని మండిపడ్డారు. రామ మందిరానికి తాళం వేస్తానని అంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దేశాన్ని విభజిస్తూ మాట్లాడుతున్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన పనులతో భారతదేశానికి గల్ఫ్ దేశాల్లో గౌరవం పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేశ్ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. ఆంధ్రప్రదేశ్ వికాసమే తన లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. అనేక ఖనిజాలు, దేవాలయాలు కలిగిన నేల రాయలసీమ.. ఈ ప్రాంతంలో చైతన్యవంతులైన యువత ఉందన్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు లేవు, యువత ఉపాధి కోసం వలస వెళ్తున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. నమ్మి అధికారంలోకి తెచ్చిన ప్రజలను వైకాపా మోసం చేసింది. ఐదేళ్లుగా ఏపీలో అభివృద్ధి లేదు. పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం కోసం వైకాపా పనిచేసింది. వైకాపా ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. పుంగనూరులో ఐదేళ్లుగా రౌడీ రాజ్యం నడుస్తోంది. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అన్ని మాఫియాలకు పక్కా ట్రీట్‌మెంట్ ఇస్తాం. ప్రతీ ఇంటికి తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జలజీవన్ మిషన్‌కు వైకాపా ప్రభుత్వం సహకారం అందించలేదు. ఐదేళ్లుగా రైతులు కూడా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వస్తే సాగునీటి ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తవుతాయి. ఉపాధి కోసం వలస వెళ్లేవారిని అన్నిరకాలుగా ఆదుకుంటాం. గల్ఫ్‌కు వెళ్లే భారతీయులకు ఇప్పుడు గౌరవం పెరిగింది. ఖతార్‌లో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా రప్పించాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఇలా జరిగేది కాదు. అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ను మళ్లీ తీసుకొస్తామని కాంగ్రెస్ చెబుతోంది. భారత్.. విభిన్న జాతుల సమూహం అని చెబుతోంది. తెల్లవాళ్లు, నల్లవాళ్లు అనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. అధికారం కోసం ఆ పార్టీ దేశాన్ని విభజించి పాలించాలని చూస్తోందని మండిపడ్డారు. నంద్యాల-ఎర్రకుంట్ల రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. కడప-బెంగళూరు మధ్య కొత్త రైల్వే లైన్ మంజూరైంది. కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ నిర్మాణంలో ఉంది. వచ్చే ఐదేళ్లలో మౌలిక సదుపాయాల పనులు మరింత విస్తరిస్తాం. రైతుల జీవితాన్ని ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే మార్చగలుగుతుంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుతో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి భాజపా, తెదేపా, జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

గురువారం । మే । 9 । 2024

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation





## జాన్వీ పెళ్లి తిరుపతిలోనే అంటూ..నెటిజన్ల పోస్టులు

**మీ ఇష్టమేనా అంటూ రిప్లై ఇస్తూ..ర్యూమర్స్‌కు చెక్**

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన వివాహానికి సంబంధించి నెటిజన్ పెట్టిన పోస్ట్‌ను ఖండిర చారు. దీంతో మరోసారి ఆమె పేరు ట్రెండిరగ్‌లోకి వచ్చింది.'జాన్వీ కపూర్ పెళ్లి తిరుపతిలో జరుగనుంది. బంగారు రంగు శారీ కట్టుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పారు' అని ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దీనికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై ఇచ్చారు. ఇక ఈ పోస్ట్‌కు అభిమానులు కూడా సరదాగా కామెంట్స్ పెడుతున్నారు. 'మీకు కూడా తెలియకుండా మీ పెళ్లి చేసేస్తున్నారు' అని ఒకరు అనగా.. 'మీరు పెళ్లి చేసుకునే వరకు వీళ్లు ప్రశాంతంగా ఉండేలా లేరు' అంటూ కామెంట్ చేశారు. కొంతకాలంగా జాన్వీ ప్రేమ వ్యవహారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గొన్న జాన్వీ తన ఫోన్‌లో స్పీడ్ డయల్ లిస్ట్ నంబర్లను ప్రస్తావిస్తూ.. తన తండ్రి, చెల్లి, శిఖర్ పేర్లు చెప్పారు. దీంతో ఈ రూమర్స్‌కు బలం చేకూరింది. అలాగే 'మైదాన్' సినిమా ప్రీమియర్ షోలో ఆమె 'శిఖు' (శిఖర్ పహాడియా) అనే లోగో ఉన్న నెక్లెస్ వేసుకువచ్చారు. ఆ ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో వీళ్లిద్దరిపై బాలీవుడ్ మీడియాలో పెళ్లి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామాఇది. అక్టోబర్ 10న మొదటి భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు రామ్ చరణ్`బుచ్చిబాబుల కాంబోలో రానున్న సినిమాలోనూ జాన్వీ నటిస్తున్నారు. త్వరలోనే దీని షూటింగ్ మొదలుకానుంది.

## సందీప్ కిషన్.. మాయవన్ లుక్ విడుదల





హీరో సందీప్ కిషన్ , క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్ట్ జెడ్ తర్వాత సెకండ్ పార్ట్ కోసం మరోసారి చేతులు కలిపారు. 'మాయవన్ అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ సీక్వెల్ ను ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై రాంబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. సందీప్ కిషన్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ పవర్ ప్యాక్డ్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. సందీప్ కిషన్ ఒక పిడికిలిని బిగించి మరో చేతిలో సూపర్ పవర్ వెపన్ తో ఇంటెన్స్ గా చూస్తున్న ఫస్ట్ లుక్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. ఈ ఎక్సయిటింగ్ ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్‌ను కీలక పాత్రలో నటిస్తున్నారు. సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. టాప్`క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో హై బ్జడెట్‌తో రూపొందనున్న ఈ చిత్రం, సూపర్‌విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండబోతుంది. ఈ చిత్రానికి కార్తీక్ తిల్లై / కవిన్ రాజ్ డీవోపీలుగా పని చేస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

## ఆర్య సినిమా అంతా భగవదేచ్ఛ

### అనుకోకుండా అంతా కలసి సక్సెస్ చేశారు

'ఇడియట్' సినిమా చూసి, 'ఇలాంటి సినిమా మనకు పడుద్దా' అనుకున్నాను. 'ఆర్య' కథ వినగానే 'దిసీజ్ మై ఇడియట్' అనే ఫీలింగ్ కలిగింది. రిలీజయ్యాక నాన్న 'టెన్ వీక్స్ సినిమా' అంటే నేనూ, సుకుమార్ ఉడికిపోయాం. 'ఆర్య' సినిమాకు 125 డేస్ షీల్డ్ తీసుకోకపోతే నా పేరు మార్చుకుంటాను' అని ఆ క్షణమే నాన్నతో సవాల్ చేశా. దాన్ని నిజం చేస్తూ చిరంజీవి గారి చేతుల మీదుగా షీల్డ్ అందుకొని నా మాట నిలబెట్టుకున్నాను' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన 'ఆర్య' చిత్రం విడుదలై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా '20 ఏళ్ల ఆర్య' పేరుతో మంగళవారం చిత్రబృందం హైదరాబాద్‌లో రీయూనియన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ మాట్లాడుతూ 'లైఫ్‌లో నాకు ఫస్ట్ సక్సెస్ అంటే ఆర్యనే. మళ్లీ అలాంటి సక్సెస్ నాకు దక్కలేదు. 'గంగోత్రి' సక్సెస్ అయింది. అయినా నేను చూడడానికి అంత గొప్పగా ఏం లేనని హీరోగా అవకాశాలు రాలేదు. అలా ఒక ఏడాది ఖాళీగా కూర్చున్నాను. 'దిల్' చిత్రం ప్రివ్యూకు వెళితే, అక్కడ నన్ను చూసి సుకుమార్ కథ చెప్పారు. నాకు మైండ్ బ్లోయింగ్ అనిపించింది. కొత్తవాళ్లని నమ్మి దిల్‌రాజు గారు డబ్బులు పెట్టి, రిస్క్ చేశారు. ఆయన లేకపోతే మేము ఎవ్వరం లేము. సుకుమార్‌కు దర్శకుడిగా తొలి చిత్రం కావడంతో ఆయన ఈ సినిమాను తీయగలరా? లేదా అనే సందేహం నాన్నకు వచ్చింది. అప్పుడు వివి వినాయక్ గారు 'ఆ కుర్రాడు (సుకుమార్) తీయగలడు. మీరు ముందుకెళ్లండి' అని భరోసా ఇచ్చారు. చిరంజీవి గారు కూడా కథ విని 'బాగుంది' అని సపోర్ట్ చేశారు. ఆయన చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నాను. 'ఆర్య'తో దిల్‌రాజు పెద్ద నిర్మాతగా ఆవిర్భవించారు. ఇండియాలో నంబర్ వన్ డైరెక్టర్ స్థాయిలో సుకుమార్ ఉన్నారు. మమ్మల్ని ఇంతలా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు రుణపడి ఉంటాను' అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ 'ఆర్య' సినిమాతో ఎంతోమంది జీవితాల్లో అద్భుతం జరిగింది. మరే ఇండస్ట్రీలోనూ ఇలాంటి ఈవెంట్ జరగలేదు. 'ఆర్య' కోసం తొలుత రవితేజ, ప్రభాస్‌ను కలిశాం. చివరకు బన్నీతో కుదిరింది. సుక్కు కథను చెబుతుంటే బన్నీ ఒక్కో సీన్‌ను రాసుకున్నాడు. అరవింద్ గారిని కూడా ఒప్పించాడు. మేకింగ్ విషయంలో సుకుమార్ తో గొడవ పడేవాణ్ణి. ఓసారి మూడు రోజులు ఇద్దరం మాట్లాడుకోలేదు. మేం అందరం పాన్ ఇండియా స్థాయిలో సక్సెస్ అవుతున్నాం అంటే 'ఆర్య' ఇచ్చిన సక్సెస్ కారణం' అని చెప్పారు. సుకుమార్ మాట్లాడుతూ 'దిల్‌రాజు సినిమా చేద్దామని మాట ఇచ్చారు గానీ అవకాశం ఇస్తారనుకోలేదు. బన్నీకి కథ చెప్పాక నన్ను తన కారులో మా ఆఫీసు దగ్గర దింపాడు. అరవింద్ గారికి మళ్లీ మళ్లీ కథ చెప్పలేక వెనక్కి వెళ్లి మళ్లీ లెక్చరర్‌గా చేరుదాం అనుకున్నాను. అరవింద్ గారు చెబితే చిరంజీవి గారికి కథ చెప్పాను. 20 నిమిషాలు టైమ్ ఇచ్చారు. కానీ 3 గంటలు విన్నారు. 'సినిమా హిట్ ముదుకెళ్లండి' అన్నారు. ఒక్క




మాంటేజ్ షూట్ కోసం దిల్‌రాజు కాళ్లు పట్టుకున్నాను. సినిమా బాగా రావడానికి కనీసం మూడుసార్లు అలా చేసి ఉంటాను' అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ 'ఆర్య' టీం ఇవ్వాల్టికీ టాప్‌లో ఉంది. ఏదో దైవిక శక్తి ఆ సినిమా విషయంలో అందరినీ ముందుకు నడిపించింది. ఇంత మంచి చిత్రంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది' అన్నారు.



## ప్రభాస్ కల్కి మూవీ మరో సంచలనం

**మహేశ్ బాబు ఎంట్రీ ఇస్తున్నాడంటూ టాక్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 రోజుకో సంచలన వార్తను తెస్తోంది. ఇండియన్ మైథాలజీ అండ్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్నాడు. దాదావు రూ.600 కోట్ల భారీ బడ్జెత్ తో హాలీవుడ్ రేంజ్ లో సినిమాను తెరకెక్కిస్తున్నారు. అందుకే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచేయగా.. తాజాగా మరో భారీ అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదేంటంటే.. కల్కి సినిమా కాస్టింగ్ లిస్టులో మరో సూపర్ స్టార్ చేరాడని అంటున్నారు.. ఆ స్టార్ మరెవరో కాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు. అవును.. కల్కి సినిమాలో మహేష్ బాబు కూడా భాగం కానున్నాడట. సినిమాలో ప్రభాస్ విష్ణు అవతారం ఎంట్రీ సమయంలో వచ్చే సీన్ కి మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇవ్వనున్నాడట. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే.. ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు కానీ,, నిజమైతే మాత్రం కల్కి సినిమా స్థాయి నెక్స్ట్ లెవల్ కి వెళ్లడం ఖాయం. ఇక కల్కి సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దుల్కర్ సల్మాన్, దీపికా పదుకొనె, దిశా పటాని వంటి స్టార్స్ నటిస్తున్నారు. వైజయంతి మూవీ బ్యానర్ నిర్మిస్తున్న ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి స్టార్ కాస్టింగ్ తో, భారీ అంచనాల మధ్య వస్తున్న కల్కి సినిమా ఇండియన్ సినిమాపై ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

## కొడుకుతో కలసి బ్రహ్మానందం కొత్త మూవీ

**బ్రహ్మ ఆనందం టైటిల్ ఖరారు**




టాలీవుడ్ స్టార్ కమెడియన్ బ్రహ్మానందం కొత్త సినిమాను ప్రకటించారు. హీరోగా తన పెద్ద కుమారుడు రాజా గౌతమ్ నటిస్తున్నారు. సరికొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమాలో తండ్రీ కొడుకులైన బ్రహ్మానందం, రాజా గౌతమ్.. తాతా మనవళ్లుగా నటిస్తుండగా.. ఈ సినిమాకు బ్రహ్మ ఆనందం అనే ఫన్నీ టైటిల్ ను ఫిక్స్ చేశారు. స్వధర్మ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్క నిర్మిస్తున్న ఈ సినిమాను కొత్త దర్శకుడు ఆర్వీఎస్ అనిల్ తెరెకెక్కిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ వీడియో విడుదల చేశారు మేకర్స్.ఈ వీడియోలో బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్, కమెడియన్ వెన్నెల కిషోర్ కనిపించారు. ముందుగా బ్రహ్మానందం తన కొడుకు గౌతమ్ ను ఉద్దేశిస్తూ.. పుష్కరం అయింది వాడు సినిమా చేసి. నువైనా చెప్పుచ్చుకదారా వాడితో. ప్రతిస్టోరీ వింటాడు. డెప్త్ లేదు, కాన్సెప్ట్ లేదని ఏదేదో చెబుతుంటాడు. అని వెన్నెల కిషోర్ తో అంటాడు. దానికి సమాధానంగా వెన్నెల కిషోర్.. అవన్నీ ఉన్న కథ సెట్ అయిందట .. అంటాడు. దానికి బ్రహ్మానంద అవునా అనగానే.. అక్కడికి గౌతమ్ వచ్చి ఏది చెప్పడానికి ట్రై చేస్తాడు. దానికి బ్రహ్మానందం.. ఏమైంది ఏంటి ప్రాబ్లమ్ చెప్పు అంటాడు.. ఈ సినిమాను నువ్వు తాతగా చేయాలి అంటాడు గౌతమ్. అలా చాలా సరదాగా సాగిన ఈ వీడియో సినిమాపై అంచనాలను పెంచేసింది. ప్రస్తుతం ఈ వీడేమో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఏ సినిమా గురించి త్వరలోనే మిగతా వివరాలు తెలియనున్నాయి. త్వరగా షూటింగ్ కంప్లీట్ చేసుకొని ఈ ఇయర్ ఎండిరగ్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ సినిమా. మరి సరికొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com